# Visit of H.E. Mohammad HaneefAtmar, Foreign Minister of the Islamic Republic of Afghanistan to India (March 22-23, 2021)

March 24, 2021

---

# ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ మహమ్మద్ హనీఫ్ అత్మార్ భారత్ పర్యటన (మార్చి 22-23, 2021)

మార్చి 24, 2021

1. ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి గౌరవనీయ మహమ్మద్ హనీఫ్ అత్మార్ న్యూఢిల్లీలో రెండు రోజుల పర్యటనను 2021 మార్చి 22-23 తేదీల్లో విజయవంతంగా పూర్తి చేశారు. ఆయనతో పాటు ఆఫ్ఘనిస్థాన్ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ ప్రతినిధి బృందం కూడా ఈ పర్యటనలో పాల్గొంది. ప్రస్తుత పదవీ బాధ్యతలను చేపట్టిన తర్వాత గౌరవనీయ హనీఫ్ అత్మార్ భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

2. విదేశీ వ్యవహారాల మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ మరియు గౌరవనీయ హనీఫ్ అత్మార్ మార్చి 22న ప్రతినిధి బృందం స్థాయి చర్చలు జరిపారు. ఈ చర్చలు సుహృద్భావ మరియు స్నేహపూర్వక వాతావరణంలో, అత్యంత వివరణాత్మక మరియు ఆరోగ్యకరమైన అభిప్రాయాల మార్పిడితో జరిగాయి. భారత్-ఆఫ్ఘనిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యం, మరీ ముఖ్యంగా రాజకీయ, భద్రతాపరమైన, వాణిజ్య, ఆర్థిక, సామర్థ్య అభివృద్ధి, విద్య, సామాజిక మరియు సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేసుకోవడంపై ఈ చర్చల్లో దృష్టిసారించారు. భారత్-ఆఫ్ఘనిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం దన్నుగా రూపుదిద్దుకున్న ఈ వ్యూహాత్మక భాగస్వామ్య మండలి (ఎస్‌పీసీ)కి ఈఏఎం మరియు ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రి అధ్యక్షత వహించారు.

3. ఆఫ్ఘనిస్థాన్‌లో శాంతి నెలకొనడం అనేది ఈ ప్రాంతం అలాగే ప్రపంచ శాంతి, భద్రత మరియు సుసంపన్నతలకు ఎంతో ముఖ్యమని ఈఏఎం పేర్కొన్నారు. విజయవంతమైన ఆఫ్ఘాన్ శాంతి ప్రక్రియకు ఒక సమగ్రమైన మరియు శాశ్వత కాల్పుల విరమణ యొక్క ప్రాధాన్యతను ఈఏఎం నొక్కిచెప్పారు. ఈ సమావేశం సందర్భంగా ఆఫ్ఘనిస్థాన్‌తో భారత్ యొక్క విస్తృత స్థాయి అభివృద్ధి భాగస్వామ్యం, ఈ ప్రాంతం మరియు ప్రపంచానికి సంబంధించి పరస్పరం ప్రయోజనం కలిగిన అంశాలు, అలాగే ఆఫ్ఘాన్ శాంతి ప్రయత్నాలు సహా అనేక అంశాలను చర్చించారు. ప్రజాస్వామ్య రాజ్యాంగబద్ధమైన కార్యాచరణకు లోబడి

సమాజంలోని అన్ని వర్గాల హక్కులను పరిరక్షించే విధంగా శాంతియుతమైన, సార్వభౌమ, సుస్థిర మరియు సమ్మిళిత ఆఫ్ఘనిస్థాన్ దిశగా భారత్ దీర్ఘకాలిక నిబద్ధత విషయమై ఆఫ్ఘనిస్థాన్ విదేశాంగ మంత్రికి ఈఏఎం భరోసా ఇచ్చారు.

4. ఇటీవల, ఫిబ్రవరి 9న ప్రధాన మంత్రి మరియు అధ్యక్షుడు ఘనీ సమక్షంలో, ఈఏఎం మరియు విదేశాంగ మంత్రి అత్మార్ కాబూల్ నగరానికి తాగునీరు అందించే షాతూట్ జలాశయం నిర్మాణం కోసం ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకాలు చేశారు. 3 బిలియన్ డాలర్ల అభివృద్ధి సహకారం అలాగే ఆఫ్ఘనిస్థాన్‌లోని మొత్తం 34 ప్రావిన్సులూ ప్రయోజనం పొందే విధంగా ప్రాజెక్టులను అమలు చేస్తున్నందుకు గాను భారత్‌కు గౌరవనీయ హనీఫ్ అత్మార్ ధన్యవాదాలు తెలియజేశారు.

5. ఈ పర్యటన సందర్భంగా గౌరవనీయ హనీఫ్ అత్మార్ జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) శ్రీ అజిత్ దోవల్‌ను కూడా కలుసుకున్నారు.

**న్యూఢిల్లీ**
**మార్చి 24, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.